క్లుప్తంగా

విద్యార్థుల భవిష్యత్ నిర్దేశించేది ఉపాధ్యాయులే


ఎంఈఓను సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్

కొలిమిగుండ్ల: విద్యార్థుల భవిష్యత్‌ను నిర్దేశించే శక్తి సామర్థ్యాలు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ఇన్‌చార్జ్ ఎంఈఓగా సేవలు అందించి అవుకు రెగ్యులర్ స్థానానికి వెళ్లిన శ్రీధర్‌రావుతో పాటు పాణ్యం ఉన్నత పాఠశాల నుంచి పదోన్నతిపై కొలిమిగుండ్ల ఎంఈఓగా ఇటీవలనే బాధ్యతలు స్వీకరించిన జిలానీ బాషాను వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతు సమాజంలో ఎవరికి లేనంత గుర్తింపు ఉపాధ్యాయులకు ఉందన్నారు. అనంతరం పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్టీయూ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సుంకన్న, శ్రీనివాసులు, ప్రసాద్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు రిమాండ్

కోవెలకుంట్ల: మండలంలోని పొట్టిపాడు గ్రామంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించి అనుచితంగా ప్రవర్తించిన కేసులో టీడీపీ నాయకులను సోమవారం రాత్రి మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం సీఐ అందించిన సమాచారం మేరకు.. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గత నెల 31 అర్ధరాత్రి గ్రామానికి చెందిన గువ్వల సుబ్బారెడ్డి, సోదరుడు గువ్వల సుందర్‌రెడ్డి చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించారు. విధుల్లో ఉన్న పోలీసుల పట్ల అనుచితంగా వ్యవహరించడంతో కానిస్టేబుల్ మాలిక్‌బాషా ఫిర్యాదు మేరకు ఐపీసీ 341, 353, రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేసి బనగానపల్లె కోర్టులో హాజరు పరుచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించడంతో ఆళ్లగడ్డ సబ్‌జైలుకు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. కాగా నిందితులు మంగళవారం సాయంత్రం బెయిల్‌పై విడుదలైనట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది.

అర్థమయ్యేలా బోధించాలి

బేతంచెర్ల: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని డోన్ డిప్యూటీ డీఈఓ క్రిస్టఫర్ అన్నారు. మండలంలో ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండటంతో అదనపు ఎగ్జామ్ సెంటర్ కోసం గ్రేస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఎంపీయూపీ ఉర్దూ స్కూల్ ను డిప్యూటీ డీఈఓ క్రిస్టఫర్, ఉర్దూ స్కూల్ డిఐ అదాం బాషా, ఎంఈఓ సోమశేఖర్ తనిఖీ చేశారు.

ట్యాబ్‌ల పంపిణీ

డోన్ టౌన్: స్థానిక పాతపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం 8వ తరగతి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో హెచ్‌ఎం పద్మావతి ట్యాబ్‌లు అందజేశారు. మొత్తం 243 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు మంజూరయ్యాయని, హాజరైన 228 మందికి అందజేసినట్లు హెచ్‌ఎం తెలిపారు.

బనగానపల్లెరూరల్: మండలంలోని పసుపల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌ల పంపిణీ చేశారు. హెచ్‌ఎం సులోచన ఆధ్వర్యంలో బనగానపల్లె మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ మోహన్ బాబు విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

డోన్ రూరల్ : మండల పరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన గొర్ల సురేష్(40) కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...డిసెంబర్ 30న ఇంట్లో ఎవ్వరులేని సమయంలో పరుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగ నోట్లో నురుగు రావడం గమనించి డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు సూచన మేరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలే మృతి చెందాడు. రెండెకరాలు ఉన్న గొర్ల సురేష్‌కు పరిస్థితులు అనుకూలించక రూ. 10 లక్షల వరకు అప్పులు చేశాడు. మద్యంకు బానిసైన సురేష్‌ను కుటుంబ సభ్యులు మందలించడంతో పురుగు మందు తాగాడు. భార్య సుజాత, కొడుకు శ్రీకాంత్ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

దొర్నిపాడు: మండలంలోని డబ్ల్యూగోవిందిన్నె గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దొర్నిపాడు పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ హోటల్‌వద్ద మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. శీను అనే వ్యక్తి గత డిసెంబర్ 31న ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె మంగళవా రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు తనను ఏమంటారో అనే భ యంతో దొర్నిపాడులో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బంధువులు పోలీసుల సాయంతో చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఓ వైద్యశాలకు తరలించారు. ఈవిషయంపై ఎస్‌ఐ తిరుపాల్‌ను వివరణ కోరగా శీనుపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయం వాస్తవమేనని విచారణ చేయకముందే అతను ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని వెల్లడించారు.

ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంపు

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

బనగానపల్లె: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ పింఛన్ కానుకను ఈ నెల నుంచి రూ.2750లకు పెంచినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక పొదుపు భవనంలో ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైఎస్సార్ పింఛన్ల పెంపు కార్యక్రమంలో వారు లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో టీడీపీ- వైఎస్సార్‌సీపీ పాలనకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ పాలనలో కేవలం 40 లక్షల పింఛన్ల మాత్రమే ఉండగా వైఎస్సార్‌సీపీ పాలనలో మరో 24 లక్షల పింఛన్లు పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ఒక్కటి నేరవేర్చలేదన్నారు. 2019 ఫిబ్రవరి వరకు వెయ్యి రూపాయలు పింఛన్ పంపిణీ చేయగా రెండు నెలలు ఎన్నికలు ఉండగా ఓట్ల కోసం చంద్రబాబు పింఛన్‌ను రూ.2వేలకు పెంచిన్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి ఎన్నికల్లో చంద్రబాబుకు బాగా బుద్ధి చెప్పారన్నారు. ప్రతి నెలా పింఛన్ల పంపిణీలో బనగానపల్లె మండలం మొదటి స్థానంలో ఉండడంతో పాటు అభివృద్ధి పనుల అమల్లోనూ ఎంపీడీఓ శివరామయ్య ముందున్నారని ఎమ్మెల్యే కాటసాని అభినందించారు.

హామీ మరచిన చంద్రబాబు

పింఛన్ పెంపు విషయంలో 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని మరిచారని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి కమిటీల ఆధ్వర్యంలోనే పింఛన్ల ఎంపిక జరిగేవని, అర్హులకు అన్యాయం జరిగేదన్నారు. బనగానపల్లె పట్టణంలో 3400 ఇళ్ల పట్టాలు పంపిణీ జరగకుండా మాజీ ఎమ్మెల్యే బీసీ అడ్డుకోవడం విచారకరమన్నారు. నియోజకవర్గ పరిశీలకులు అష్రఫ్ ఖాన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీ మేరకు నవరత్నాలు పథకం ద్వారా అన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, డీపీఓ జనార్దన్‌రెడ్డి, ఎంపీపీ మానసవీణ, ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మార్కెట్ యార్డు చైర్మన్ దీవెనమ్మ, కుర్ణికా ర్పొరేషన్ డైరెక్టర్ శ్యామలదేవి, సర్పంచ్ ఈసారి యల్లమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు గుండం శేషిరెడ్డి, గుండంనాగేశ్వరరెడ్డి, అబ్దుల్‌ఫైజ్, బుచ్చిరెడ్డి, రమణ, బండి బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, కోడూరు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

దివంగత చల్లాకు అవమానం జరిగితే సహించం

అవుకు: రాయలసీమ రాజకీయాల్లో మంచి గుర్తింపు, క్రమశిక్షణకు మారు పేరుగా ఉన్న దివంగత నేత చల్లా రామకృష్ణారెడ్డికి అవమానం జరిగితే సహించబోమని చల్లా కుటుంబ సభ్యులు మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ నెల 1వ తేదీన దివంగత చల్లా రామకృష్ణా రెడ్డి రెండవ వర్ధంతి నేపథ్యంలో జరిగిన వివాదంపై చల్లా పెద్ద కుమారుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడారు. మా తండ్రి చల్లా వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహ ఆవిష్కరణకు మా తమ్ముడు, దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ్ రెడ్డి భార్య చల్లా శ్రీలక్ష్మిని ఆహ్వానించినా స్పందించలేదన్నారు. అదేరోజు సాయంత్రం చల్లా శ్రీలక్ష్మి చల్లా సమాధి వద్దకు వెళ్తున్న సమయంలో ఆమె వెంట వచ్చిన కొందరు అల్లరిమూకలు ఈలలు వేస్తూ, బాణాసంచా కాలుస్తూ ర్యాలీగా వేడుకలా వెళ్లడం మా కుటుంబానికి చాలా బాధ కలిగిందన్నారు. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయి బాధలో ఉన్న రోజును ఇలా వేడుకలా చేయటం సమంజసం కాదని ఆమెకు సూచించడంతో వివాదం చోటుచేసుకుందన్నారు. మా తండ్రి వర్ధంతి రోజు ఆయనకు ఇలాంటి అవమానం జరగటంతో మా కుటుంబం తీవ్ర మనస్తాపానికి గురైందని ఆందోళన వ్యక్తం చేశారు.

వరిగడ్డి దగ్ధం

బేతంచెర్ల: పట్టణం సమీపాన బలపాలపల్లె రహదారిలో విద్యుదాఘాతంతో ట్రాక్టర్ వరిగడ్డి దగ్ధమైంది. బలపాలపల్లెకు చెందిన సుబ్రహ్మణ్యం పాణ్యం మండలం గోనవరం నుంచి రూ. 20 వేలు వెచ్చించి వరిగడ్డిని ట్రాక్టర్‌లో తీసుకెళ్తుండగా స్థానిక అల్లాబకాష్ దర్గాకు వెళ్లే రహదారిలో ఎదురుగా వచ్చే లారీని తప్పించే క్రమంలో విద్యుత్ తీగెలు తగిలి వరిగడ్డి అంటుకుంది. డ్రైవర్ చాకచాక్యంగా వ్యవహరించి పాలిస్ పరిశ్రమలోకి మంటలను అదుపు చేసేందుకు ట్రాక్టర్‌ను తీసుకెళ్లాడు. మంటలు ఎక్కువ కావడంతో ట్రాక్టర్‌లో వరి గడ్డిని లిఫ్ట్ ఎత్తాడు. దీంతో ట్రాక్టర్ ప్రమాదం నుంచి బయట పడగా, రూ. 20 వేల నష్టం జరిగినట్లు బాధిత రైతు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఏడీ మధు సూధన్ రెడ్డి, ఏఈ మహబూబ్ వలీ కిందికి వాలిన విద్యుత్ తీగలను పరిశీలించారు. వీలైనంత త్వరగా ప్రమాదాలు జరగకుండా ఎత్తుగా ఉండే స్తంభాలను ఏర్పాటు చేస్తామన్నారు.

అవ్వాతాతలకు అండగా సీఎం జగన్

అవుకు: రాష్ట్రంలోని ప్రతి అవ్వాతాతకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా ఉన్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీ కార్యాలయంలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమానికి ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాటసాని హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో పేదల బాధలు నేరుగా చూసి వారి కుటంబాల్లో పెద్ద కుమారుడిలా ఉంటాననంటూ భరోసా కల్పించారని, ఆ దిశగా ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వనివి అమలు చేస్తూ ఆదుకుంటున్నారన్నారు. గతంలో టీడీపీ హయాంలో రూ.1000లు పింఛన్ అందించేవారని, ఎలక్షన్‌కు రెండు నెలల ముందు రూ.2వేలు పింఛన్ ఇచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూశారని, బాబు కపట మోసాన్ని ప్రజలు నమ్మలేదని, అఖండ మెజార్టీతో వైఎస్సార్‌సీపీని గెలిపించారని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్నవారికి పింఛన్ అందాలంటే అవ్వాతాతలు కాళ్లు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, అలా తిరిగినా కూడా జన్మభూమి కమిటీ సభ్యులు నిర్ణయించిన వారికే మంజూరయ్యేవని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పార్టీలు, కుల, మతాలు, వర్గాలతో సంబంధం లేకుండా నిష్పక్షపాతంగా అర్హతే ప్రామాణికంగా పింఛన్‌లు మంజూరు అవుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో 39లక్షలు మందికి పింఛన్లు అందిస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 64లక్షల మందికి అందిస్తున్నామని గుర్తు చేశారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గంలోనే మూడ సంవత్సరాల కాలంలో 7వేల కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీన సూర్యుడు రాకముందే వలంటీర్, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుని ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ కానుకను అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను సాగిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో మనమందరం ఏకతాటిపై ఉండి ఆయన్ను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నూతనంగా పెన్షన్ కానుకకు అర్హత పొందిన 272 మందికి వైఎస్సార్ పెన్షన్ కానుకను అందించారు. అలాగే అక్కడ పలు సమస్యలతో ప్రజలు ఎమ్మెల్యేకు అర్జీలను ఇచ్చారు. సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ తెలుగు రామప్ప, ఎంపీడీఓ అజాంఖాన్, తహసీల్దార్ శ్రీనివాసులు, డీటీ పోతుల ప్రసాద్ బాబు, ఎంఈఓ శ్రీధర్ రావు, ఈఓఆర్డీ రామకృష్ణవేణి, పశువైద్యాధికారి భారతీదేవి, ఈఓ అశ్విన్ కుమార్, సర్పంచ్ మందా గుర్రమ్మ, ఎంపీటీసీ సభ్యులు గోపవరం గోపాల్ రెడ్డి, ప్రత్యూష, నాయకులు రామారావు, పురుషోత్తం నాయుడు, లక్మానాయక్, చౌడయ్య తదితరులు పాల్గొన్నారు.


పింఛన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి

పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

డోన్ టౌన్: పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. పట్టణ పరిధిలోని 10,11వ వార్డుల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్‌హుస్సేన్, కౌన్సిలర్లతో కలిసి చైర్మన్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమానంగా ప్రాధాన్యతనిస్తుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. అర్హత ఉండి ఇంకా ఎవ్వరికైనా సంక్షేమ పథకాల అందకుంటే వారు సచివాలయాల్లో సంప్రదిస్తే న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో డోన్‌లో గత 50 ఏళ్లుగా జరగని అభివృద్ధి మూడేళ్లలో చేసి చూపించారని వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమాదేవి, మౌలాబీ, ఫాతీమా, రమణ, ధారాహరినాథ్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, స్వర్ణలత, వైఎస్సార్‌సీపీ నాయకులు పోస్టు ప్రసాద్, సతీష్, జనార్దన్, శ్రీధర్‌నాయుడు, సుధాకర్, మల్లికార్జున, భాస్కర్, అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న నాయకులు, అధికారులు

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

ప్యాపిలి: ఆర్డీటీ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని డోన్, ధర్మవరం ఆర్డీఓలు వెంకటరెడ్డి, తిప్పేనాయక్ అన్నారు. మండల పరిధిలోని అలేబాదుతండాలో ఆర్డీటీ సంస్థ రూ. 13 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని వారు ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ చిన్నబాలు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీఓలు మాట్లాడారు. ఆర్డీటీ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాల ద్వారా పేదకుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని తెలిపారు. పాఠశాల భవనాన్ని నిర్మించడంతోపాటు అందులో ట్యూటర్లను నియమించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఏరియా టీం లీడర్ నరసింహులు, ఎంపీటీసీ దేవిబాయి, గ్రామస్తులు కృష్ణానాయక్, పెద్దస్వామి నాయక్, బాలునాయక్, గోపినాయక్, వెంకటేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తిప్పేనాయక్

కమనీయం రంగనాథ స్వామి రథోత్సవం

బేతంచెర్ల: మండల పరిధిలోని గూటుపల్లె సమీపాన కొండల్లో వెలసిన పాలుట్ల రంగనాథస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ ఏడాది నిర్వహించిన రథోత్సవం కమనీయంగా జరిగింది. ఆలయ ఈఓ మద్దిలేటి, భక్తజన సందోహం మధ్య నూతన రథంపై శ్రీదేవి, భూదేవి సమేత పాలుట్ల రంగనాథ స్వామిని కొలువుంచి పూజల అనంతరం రథాన్ని ఆలయ ఆవరణలో గోవింద నామస్మరణల మధ్య లాగారు. డోన్ మండలం యూ కొత్తపల్లెకు చెందిన ఓ గుర్రం డప్పులు, మంగళ వాయిద్యాలకు లయబద్ధంగా చేసిన నృత్యం ఆకట్టుకుంది. ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర స్థాయి క్యాటగిరి బండలాగుడు పోటీలను నిర్వహించారు. వైఎస్సార్ జిల్లా, వడ్డెమాను విశ్వనాథ్ రెడ్డి వృషభాలు ప్రథమ స్థానం, అనంతపురం జిల్లా గుత్తి మండలం బేడల మద్దిలేటి, డోన్ మండలం కొత్తకోట తలారి కాంతు వృషబాలు సంయుక్తంగా ద్వితీయ స్థానంలో నిలిచాయి. కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం మంగలి నడిపి వెంకటేశ్వర్లు, ప్యాపిలి మండలం పీఆర్‌పల్లె శివ కోటి వృషభాలు సంయుక్తంగా తృతీయ, కోడుమూరు మండలం, కొత్త పల్లె దుబ్బన్న నాల్గవ, బేతంచెర్ల మండలం ఊశేనాపురం గ్రామం పెద్దిరెడ్డి, పాణ్యం మండలం బలపనూర్ సూర్యనారాయణ రెడ్డి వృషభాలు సంయుక్తంగా ఐదవ స్థానంలో నిలిచాయి. గెలుపొందిన వృషభాల యాజమాన్యాలకు వరుసగా రూ. 40 వేలు, రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ.10 వేలు, రూ. 5వేల అందజేశారు.


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

గద్వాల వృషభాల జయకేతనం

బేతంచెర్ల : మండల పరిధిలోని శ్రీ లక్ష్మీమద్దిలేట య్య ఆలయంలో ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవములను పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్ర స్థాయి పాల పండ్ల, న్యూకేటగిరి బండలాగుడు, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం ముగిశాయి. వివిధ జిల్లాల నుంచి 13జతల వృషభ రాజములు పోటీల్లో పాల్గొన్నాయి. తెలంగాణా రాష్ట్రం, గద్వాల జిల్లా కుర్వ కర్రెప్ప వృషబాలు ప్రథమ, నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం రోళ్ల పాడుకు చెందిన ప్రభాకర్ రెడ్డి, జూటూరు రామ క్రిష్టారెడ్డి వృషభాలు ద్వితీయ స్థానంలో నిలిచాయి. పాణ్యం మండల ఎస్ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి వృషభాలు తృతీయ, అనంతపురం జిల్లా తాడిపత్రి రాజశేఖర్‌రెడ్డి వృషభాలు, వైఎస్సార్ కడప జిల్లా సుధీర్ కుమార్ రెడ్డి వృషభాలు నాల్గవ, వైఎస్సార్ జిల్లా గొల్లపల్లి మేఘనాథ్ రెడ్డి వృషభాలు ఐదవ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా వైఎస్సార్ జిల్లా, బెస్తవారి పేట చంద్రాయుడు వృషభాలు, నంద్యాల జిల్లా, జూటూరు రామ చంద్రారెడ్డి వృషభాలు, కలగొట్ల రఘు రెడ్డి వృషభాలు, అనంతపురం జిల్లా నారాయణ స్వామి వృషభాలు వరుసగా ఆరు, ఏడు, ఎనమిది, తొమ్మిది స్థానాలు కైవసం చేసుకున్నాయి. గెలుపొందిన వృషభాల యాజమాన్యాలకు వరుసగా రూ. 30 వేలు, రూ.25 వేలు, రూ. 20 వేలు, రూ. 15 వేలు, రూ.10వేలు, రూ. 8వేలు, రూ. 5, రూ. 3 వేలు, రూ. 2వేలు చొప్పున అందజేశారు.

అదేవిధంగా న్యూకేటగిరి విభాంగలో నిర్వహించిన బండలాగుడు పోటీలకు 18 జతల వృషభాలు పాల్గొన్నాయి. నంద్యాల జిల్లా, పెద్ద కొట్టాల బోరెడ్డి కేశవ రెడ్డి వృషభాలు ప్రథమ, బిల్లలాపురం భూమా గోవర్ధన్ రెడ్డి, కందూరు రాంభూపాల్ రెడ్డి, శిరివెళ్లకు చెందిన రావన్ వృషభాలు సంయుక్తంగా ద్వితీయ, అనంతపురం జిల్లా, చక్రాయపేట రవీందర్ రెడ్డి తృతీయ స్థానాల్లో నిలిచి వరుసగా రూ. 55 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు కైవసం చేసుకున్నాయి. తర్వాత స్థానాల్లో కర్నూలు జిల్లా, చిన్న నేలటూరు గాజుల కుమార స్వామి వృషభాలు, నంద్యాల జిల్లా, గోర్లగుట్ట బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వృషభాలు, నంద్యాల జిల్లా గోపవరం జికె రెడ్డి బుల్స్ భీమవరం, వనికందిన్నె తలారి పెద్ద శరబయ్య వృషభాలు, జిల్లెల గోటిక నాగిరెడ్డి వృషభాలు నిలిచి రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.6 వేలు, రూ. 4 వేల నగదు బహుమతులను కైవసం చేసుకున్నాయి.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో డోన్ మండలం మిద్దె పల్లె జట్టు ప్రథమ స్థానం, ఓర్వకల్లు మండలం కొంతలపాడు ద్వితీయ, ఆర్ఎస్ రంగాపురం తృతీయ, ఓర్వకల్లు మండలం కొమరోలు నాల్గవ, పత్తి కొండ మండలం చందోలు 5 స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. విజేత జట్లకు రూ.10 వేలు రూ8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు రూ. 2 వేల చొప్పున అందజేశారు.

సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలి


పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంఈఓ తిమ్మారెడ్డి

కోవెలకుంట్ల: భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం పూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ తిమ్మారెడ్డి, రేవనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఇండోర్‌స్టేడియ సమీపంలో కుందూ పరివాహక గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, రోటరీ క్లబ్ భవనంలో క్లబ్ అధ్యక్షుడు బాలాజీసింగ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ వితంతువులు, బాలికల విద్యకోసం సావిత్రిబాయి పూలే అనేక పాఠశాలలను నెలకొల్పాలన్నారు. అనంతరం ఉపాధ్యాయినీలను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, కృష్ణదాసు, ఉసేన్‌బాష, రాజు, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు శివప్రసాద్, ప్రసాదు, శ్రీపతి, నీరజ, నాగేశుడు, ఉసేనయ్య, తిరుపతిరెడ్డి, సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, జ్యోతి, సుగుణ, అఖిల భారత కార్మిక సంఘాల నాయకులు కరీంబాషా, పెద్ద పెద్దయ్య, పెద్ద నరసయ్య, వెంకటశివారెడ్డి పాల్గొన్నారు.

బనగానపల్లెరూరల్: మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మల్లికార్జుననాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయని సుస్మితను విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి, సుబ్రహ్మణ్యం, లతీఫ్, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు.

కొలిమిగుండ్ల: మహిళలు విద్యకు దూరంగా ఉన్న పరిస్థితుల్లో పోరాటం చేసి మహిళా చైతన్యానికి సావిత్రిబాయి పూలే ఆద్యురాలుగా నిలిచారని ఎంఈఓ జిలానీ బాషా కొనియాడారు. సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగళవారం కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపాస్) ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరుగురు ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సోమశేఖర్,తెలుగు పండిట్ వైవిఎస్ నారాయణరెడి, ఆపాస్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అవుకు: ప్రతి ఒక్కరూ సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఆమె బాటలో నడవాలని ఎంఈఓ శ్రీధర్ రావు అన్నారు. మంగళవారం అవుకు మండలంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ శ్రీధర్ రావు, గ్రామాల్లో హెచ్‌ఎంలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయినులను సన్మానించారు.

డోన్ టౌన్: సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన పూలే దంపతుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు, భ్రూణహత్యల నివారణ కమిటీ సభ్యుడు, సామాజిక కార్యకర్త మహ్మద్ రఫీ, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మారం రంగనాయకులు పిలుపునిచ్చారు. సావిత్రి బాయి పూలే జయంతిని పురష్కరించుకుని మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ ఛాంబర్‌లో ఏఈ నాగరాజు రాశేఖర్‌రెడ్డికి పూలే చిత్రపటం అందజేసి శాలువాతో సత్కరించారు. అలాగే బాలికల ఉన్నత పాఠశాల్లో పూలే కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగనాయకుల ఆధ్వర్యంలో, తారకరామ నగర్‌లో మహ్మద్‌రఫీ పూలే చిత్ర పటానికి పూల మాలలు వేస్తూ నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎం మైమున్నీసా, బీసీ సంఘం నాయకులు వడ్డేర సుజాత, మస్తానయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కమలాపురం బొబ్బల శివరామిరెడ్డి, కురుకుంద హరి, తలారి విజయుడు, మంగమూరి గోపాలు పాల్గొన్నారు.

బేతంచెర్ల: జ్ఞాన నిధి సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని పాణ్యం సిమెంట్ నగర్ జూనియర్ కాలేజీలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బాల కృష్ణ, జ్ఞాన నిధి సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తిమ్మయ్య, ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ, సభ్యులు ఈశ్వర్, మధు సూధన్, ఎల్లయ్య ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయినులు సంధ్య, వైష్ణవిని ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు రూ. 10 వేల విలువచేసే క్రీడా పరికరాలు అందజేశారు.

ప్యాపిలి: ఉపాధ్యాయ లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శనీయమని యూటీఎఫ్ అధ్యక్షుడు సర్వజ్ఞమూర్తి, మండల గౌరవాధ్యక్షుడు లక్ష్మీనాయక్ అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రబాయి పూలే జయంతి నిర్వహించారు. హెచ్‌ఎం విజయనిర్మల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయినులు శ్రీలత, శైలజ, కవితావాణి, భాగ్యలక్ష్మి, మహేశ్వరమ్మ, చౌడమ్మ తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు లతీఫ్, మోహన్, శాంతిప్రియ, అంజనప్ప, శ్రీధర్‌రాజు, నెల్లూరప్ప, శాంతి కుమార్, రమేశ్ నాయుడు, మధు పాల్గొన్నారు.


పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న దృశ్యం


ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న దృశ్యం


ఉపాధ్యాయినులను సన్మానించిన దృశ్యం


ఉపాధ్యాయినిని సన్మానిస్తున్న విద్యార్థినులు


ఉపాధ్యాయినులను సన్మానించిన దృశ్యం

వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి

బేతంచెర్ల: అన్నిరంగాల్లో వెనుకబడిన వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వెంకటేష్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి కాంతయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలోని జీవీఆర్ ఫక్షన్ హాలులో బేతంచెర్ల వడ్డెర సేవా సమితి గౌరవ అధ్యక్షుడు ఎం సుబ్బారాయుడు, జిల్లా నాయకుడు లంకా సుబ్బారాయుడు ఆధ్వర్యంలో రాయలసీమ స్థాయి వడ్డెర చైతన్య సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వడ్డెరులను ఎస్టీలుగా గుర్తించడంతో పాటు మైనింగ్ జీవో 145 అమలు చేయాలని, 45 సంవత్సరాలు నిండినవారికి పింఛన్ సౌకర్యం, విద్యార్థులకు విదేశీ విద్యకు రూ. 50 లక్షలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డెర ఓబన్న జయంతిని ప్రభుత్వమే జనవరి 11న నిర్వహించాలన్నారు. అనంతరం మండల కన్వీనర్‌గా దేరంగుల సుబ్బారాయుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సాధికార అధ్యక్షులు వెంకట్, జిల్లా అధ్యక్షుడు చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్